RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్
సంపుటి : 18
సంచిక : 100
Vol : 18
Issue : 100



# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, శుక్రవారం 12 జూన్ 2026
Karimnagar, Friday 12 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

## 824కు పెరగనున్న ఎంపీ స్థానాలు!

- లోక్‌సభ పునర్విభజనకు కీలక ప్రతిపాదన..
- పెద్ద రాష్ట్రాల్లో 50 శాతం పెంచాలి

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై ప్రధాని ఆర్థిక సలహా మండలి (EAC-PM) కీలక ప్రతిపాదనలు చేసింది. జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా పట్టణీకరణ, ఎస్సీ–ఎస్టీ జనాభా, భాషాపరమైన వైవిధ్యం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని కొత్త నియోజకవర్గాల ఏర్పాటు చేపట్టాలని సూచించింది. ముఖ్యంగా చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంతో అక్కడి లోక్‌సభ స్థానాలను రెట్టింపు చేయాలని సిఫార్సు చేసింది.

ప్రస్తుతం దేశంలో 543 లోక్‌సభ స్థానాలు ఉండగా, తాజా ప్రతిపాదనలు అమలైతే వాటి సంఖ్య 824కు చేరే అవకాశం ఉంది. పెద్ద రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీట్లను సుమారు 50 శాతం వరకు పెంచే విధంగా మోడల్‌ను రూపొందించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 170 నియోజకవర్గాలను

(మిగతా 2లో...)



## గృహిణిలు కాదు జాతి నిర్మాతలు

- దేశాభివృద్ధిలో వారి పాత్ర కీలకం
- మహిళల సేవలను గుర్తించాలి
- నెలకు రూ.30,000 చెల్లించాలి
- సుప్రీం సంచలన ఉత్తర్వులు

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** కోట్లాదిమంది గృహిణుల విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వారిని దేశ నిర్మాతలుగా గుర్తించాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. దానికి తగ్గట్టుగా పరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈ దిశగా ఉత్తర్వులు సైతం జారీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇంట్లో వారు అందించే సేవలను ప్రత్యేకమైన నష్టపరిహార ప్రాతిపదికగా పరిగణించాలని స్పష్టం చేసింది.

మోటారు వాహనాల చట్టం పరిధిలో దాఖలయ్యే ప్రమాద పరిహార కేసుల్లో సుప్రీంకోర్టు తాజాగా ఈ తీర్పును వెలువరించింది. ఏదైనా ప్రమాదంలో గృహిణి మరణించినా లేదా ప్రమాదం జరిగిన సందర్భంలో

(మిగతా 2లో...)



## భారత నౌకపై అమెరికా దాడి

### ముగ్గురు భారతీయ నావికులు మృతి

### ఆగ్రహం వ్యక్తంచేసిన భారత్

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** ఒమన్ గల్ఫ్‌లో అమెరికా సైనిక దాడికి గురైన 'సెట్టెబెల్లో' ట్యాంకర్‌లో గల్లంతైన ముగ్గురు భారతీయ నావికులు మృతి చెందినట్లు నౌకాయాన శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ అధికారికంగా వెల్లడించారు. ఒమన్ తీరంలో ఈ నౌకపై దాడి జరిగిన సమయంలో మొత్తం 24 మంది భారతీయులు ఉన్నారు. వీరిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మిగిలిన 21 మందిని రక్షించినట్లు తెలిపారు. ఈ విషయంలో విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారం తీసుకున్నట్లు పేర్కొన్నారు. అమెరికా సైనిక దళాల ఆదేశాలను పాటించకపోవడంతో ఆ నౌకపై తాము ఖచ్చితమైన దాడి చేసినట్లు అమెరికా రక్షణ విభాగం సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఇరాన్ నుండి చమురును (మిగతా 2లో...)




## 700 అభ్యంతరాలు

- కవిత పార్టీ పేరుపై బిగ్ ట్విస్ట్..
- హాట్‌టాపిక్‌గా టీఆర్ఎస్ పేరు
- పార్టీ పేరు ఉంటుందా?

**పీపుల్స్ డైరీ– హైదరాబాద్ :** టీఆర్ఎస్ పార్టీ పేరుకు సంబంధించి.. వివాదం రోజురోజుకూ ముదురుతోంది. ఇప్పటికే కవిత ప్రతిపాదించిన తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరును కాస్తా కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రక్షణ సేనగా మార్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ టీఆర్ఎస్ పేరు మీద అభ్యంతరాలు చెప్పాలంటూ ఇచ్చిన ప్రకటనపై వందల కొద్ది అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక టీఆర్ఎస్ పేరును తామే ముందు రిజిస్టర్ చేసుకున్నట్లు మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి ఇప్పుడు ఈసీని ఆశ్రయించడం గమనార్హం. షార్ట్‌కట్‌లో టీఆర్ఎస్ పేరు వచ్చేలా

(మిగతా 2లో...)



## మందగించిన రుతుపవనాలు

- నిలిచిపోయిన విస్తరణ, కదలికలు?
- మరికొద్దిరోజులు మండనున్న ఎండలు
- జూన్ 17 తర్వాతే వర్షాలు కురిసే చాన్స్
- ఎల్‌నినో ప్రభావంతోనే ఇదంతా....

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** నైరుతి రుతపవనాల పై కీలక అప్డేట్. వర్షాలు కురుస్తుండటంతో రుతుపవనాలు వేగంగా వ్యాపిస్తాయని ఇప్పటి వరకు అంచనాలు వెల్లడయ్యాయి. కాగా, తాజాగా రుతుపవనాల వేగం మందగించినట్లు వాతావరణ శాఖ పేర్కొంది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీన పడుతు న్నాయని, ప్రస్తుతం దక్షిణ తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రుతుపవనాలు నిలిచిపోయే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మరో 10 రోజులవరకు ఉష్ణోగ్రతలు పెరుగవచ్చని అధికారులు తెలిపారు. రుతువపనాల కదలిక నిలిచిపోయింది. ఈ ప్రభావంతో జూన్ 17 వరకు చెదురుమదురు వర్షాలు పడే అవకాశమున్నట్టు చెప్పారు. జూన్ 19 నుంచి 23 మధ్య తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో రుతుపవనాలు చురుగ్గా కదులుతాయని,అప్పుడు మళ్లీ వర్షాలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. జూన్ 1న వానకాలం ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్రంలో భారీ వర్షపాతం నమోదు కాలేదు. 10 రోజుల్లో -24 శాతం (మిగతా 2లో...)

## జంట హత్యల కేసులో మలుపు

- నిందితురాలి మృతి..
- 24 రోజుల క్రితం యాసిడ్ తాగి, చికిత్సపొందుతూ మరణం!
- అప్పు అడిగినందుకు ఇద్దరు మహిళలను ఫామ్‌హౌస్‌కు పిలిచి హత్య
- అరెస్ట్‌కు ముందే యాసిడ్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన నిందితురాలు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపుతున్న మహిళల జంట హత్యల కేసులో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ఈ ఘోర క్రూరత్వానికి పాల్పడిన ప్రధాన నిందితురాలు కరీమాబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో.. దాదాపు 24 రోజుల క్రితం ఆమె యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అప్పటి నుంచి ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరీమాబీ.. పరిస్థితి విషమించడంతో గురువారం మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.

**అప్పు తీర్చమంటే హత్యలు చేసింది..!**

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. కరీమాబీ దంపతులు తమ

(మిగతా 2లో...)

## కాడెద్దులా మారిన మహిళ

### సంకల్ప బలం ముందు ఓడిన పేదరికం

మహారాష్ట్ర లాతూర్ జిల్లా బంబాలి గ్రామంలో ఒక హృదయ విదారకరమైన ఘటన వెలుగుచూసింది. పిడుగుపాటుకు ఒక ఎద్దు మరణించడంతో సాగు ఆగి పోకూడదని ఓ మహిళా రైతు అసాధారణ సాహసం చేసింది. పేదరికం కారణంగా మరో ఎద్దును కొనే స్తోమత లేకపోవడంతో.. చనిపోయిన ఎద్దు స్థానంలో తానే కాడెద్దులా మారింది. భుజంపై నాగలి కాడిని మోస్తూ భర్తతో కలిసి ఆమె పొలం దున్నుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. పంట పండించేందుకు ఆ కుటుంబం పడుతున్న తపన, వారి కన్నీటి గాథ నెటిజన్ల కళ్లను చెమరుస్తోంది.



- పిడుగుపడి పోయిన ఎద్దు ప్రాణం
- ఎద్దు కొనే స్థోమత లేక తనే ఎద్దులా మారి....
- పేద రైతు ఇంట్లో ఆశల దీపం
- సోషల్ మీడియాలో వైరల్

## హైదరాబాద్ వాసులకు అలర్ట్..

### తాగునీటి సరఫరాలో అంతరాయం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్ నగరవాసులకు జలమండలి కీలక సూచనలు చేసింది. పలు ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని.. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించింది. హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్–2 లోని కలబ్‌గూర్––పటాన్‌చెరు పంపింగ్ మెయిన్‌కు చెందిన 1500 మి.మీ. వ్యాసం గల ప్రధాన పైప్‌లైన్‌లో రుద్రారం గ్రామం సమీపంలో భారీ లీకేజీ ఏర్పడింది. ఈ భారీ లీకేజీలను అరికట్టడానికి జలమండలి అధికారులు అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టారు. దీనికి కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడతాయి. పనులు పూర్తి కాగానే యధావిధిగా నీటి సరఫరా పునరుద్ధరణ జరుగుతుందని జలమండలి తెలిపింది..

**తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

1. ఓ అండ్ ఎం డివిజన్ 17: ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి,

(మిగతా 2లో...)

## 2 వారాల్లో నివేదిక ఇవ్వాలి

### విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై ఎన్‌హెచ్‌ఆర్సీ సీరియస్..

**పీపుల్స్‌డైరీ–విశాఖపట్నం :** విశాఖ స్టీల్ ప్లాంట్ భారీ ప్రమాదం సంభవించి సుమారు 8 మంది కార్మికులు అక్కడికక్కడే మరణించగా మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు. అయితే తాజాగా ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను స్పందించింది. సోషల్ మీడియా, న్యూపేపర్‌లో వచ్చిన కథనాల ఆధారంగా ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసిన కమిషన్ ఆంధ్రప్రదేశ్ సీఎస్‌కు తాజాగా నోటీసులు జారీ చేసింది. నోటీసుల్లో ఎన్‌హెచ్‌ఆర్సీ కీలక విషయాలను పేర్కొంది. ప్రమాద ఘటనపై రెండు వారాల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే స్టీల్ ప్లాంట్‌లోని భద్రతా లోపాలపై పూర్తి వివరాలు సమర్పించాలని కోరింది. ప్రమాదంలో గాయపడిన కార్మికుల పరిస్థితిపై ఆరా తీసింది. అలాగే ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఎలాంటి పరిహారం అందించారు. దానికి సంబంధించిన పూర్తి విరాలను కూడా నివేదికలో సమర్పించాలని మానవ హక్కుల కమిషన్ నోటీసుల్లో పేర్కొంది.



# 700 అభ్యంతరాలు...

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రక్షణ సేన పేరుపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలంటూ న్యూస్ పేపర్లలో ఇచ్చిన ప్రకటనపై దాదాపు 700 అభ్యంతరాలు అందినట్లు తెలుస్తోంది. అయితే తన పార్టీ పేరును కవిత అధికారికంగా ప్రకటించడానికి ఒకరోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్.. అనే వ్యక్తి.. తెలంగాణ రాష్ట్ర సామాజిక సేన (టీఆర్ఎస్) అనే పార్టీ పేరు కోసం కేంద్ర ఎన్నికల సంఘంను ఆశ్రయించినట్లు సమాచారం. అయితే కవిత తెలంగాణ రక్షణ సేన.. దయానంద్ దరఖాస్తు చేసిన తెలంగాణ రాష్ట్ర సామాజిక సేన పార్టీలకు షార్ట్ కట్ టీఆర్ఎస్ ఒక్కటే కావడంతో ఈ వివాదం నెలకొంది.

ఏప్రిల్ 25వ తేదీన పార్టీ ఆవిర్భావ కార్యక్రమం సందర్భంగా తన పార్టీ పేరు టీఆర్ఎస్ అని ప్రకటించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) అంటూ ప్రకటించారు. ఆ తర్వాత కొన్నిరోజులకే ఎన్నికల సంఘం తెలంగాణ రక్షణ సేన పేరుకు ఆమోదం కల్పించింది. పార్టీ పేరు మారినా.. దానికి షార్ట్‌కట్ టీఆర్ఎస్ రావడంతో కవిత సంతోషంలోనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు టీఆర్ఎస్ పార్టీ పేరుపై మరోసారి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. కవిత కొత్త పార్టీకి టీఆర్ఎస్ అనే పేరు కొనసాగుతుందా లేదా అనేది సర్వత్రా ఉత్కంఠగా మారింది.

మరోవైపు.. కవిత పార్టీకి టీఆర్ఎస్ పేరు పెట్టడంపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) హైకమాండ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారికంగా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. 14 ఏళ్ల పాటు సుదీర్ఘంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) అనే పేరు తెలంగాణ ప్రజల ఎమోషన్స్‌తో అల్లుకుపోయిందని బీఆర్ఎస్ పార్టీ తెలిపింది. ఇప్పటికీ గ్రామాల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్ పార్టీగానే గుర్తిస్తున్నారని.. ఇప్పుడు అదే పేరుతో ఇంకో కొత్త పార్టీకి ఆమోదం ఇస్తే.. ప్రజలు తీవ్ర గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ వాదించింది.

# గృహిణులు కాదు జాతి నిర్మాతలు

(మొదటి పేజీ తరువాయి)

ఆమె అందించే డొమెస్టిక్ కేర్ కు సంబంధించిన పరిహారం మొత్తాన్ని లెక్కించేటప్పుడు ఒక ప్రత్యేక అంశంగా పరిగణించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్ కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

గృహిణులు అందించే డొమెస్టిక్ కేర్ ను వెలకట్టలేమని, వారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది. గృహిణులు చేసే సేవలు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని, అందుకే ఇకపై 'హోమ్ మేకర్' అనే పదానికి బదులుగా వారిని 'నేషన్ బిల్డర్' అనే గుర్తింపు లభించాలని కోర్టు ఆకాంక్షించింది. గృహిణులు, వారు అందించే సేవలన్నీ కూడా ఒక్క కుటుంబానికి మాత్రమే పరిమితం కాదని బెంచ్ తేల్చి చెప్పింది. కుటుంబ సభ్యులు/వ్యక్తుల ఎదుగుదల, దేశ ప్రగతికి గృహిణులు ఎంతగానో దోహదపడతారని ఈ సందర్భంగా న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. "గృహిణిని ఇకపై దేశ నిర్మాతగా (చీఫ్అశీఅ ఎబఅశ్రీసవతీ) గుర్తించాలి. గతంలో వెలువడిన 'ప్రణయ్ సేథి' తీర్పులోని మార్గదర్శకాలకు అదనంగా, ఇప్పుడు ఈ గృహ నిర్వహణ సేవల (ణశీఎవర్అష ఝుతీవ) నష్టాన్ని కూడా పరిహారంలో చేర్చాలి.." అని తఎ తీర్పులో పేర్కొన్నారు.

ప్రమాదం జరిగినప్పుడు గృహిణులు అందించే ఈ సేవలకు ఆర్థిక విలువ కట్టే విషయమై కోర్టు స్పష్టత ఇచ్చింది. గృహ నిర్వహణ సేవలకు కోల్పోయిన నష్టాన్ని నెలవారీ ఆదాయంగా పరిగణించాని సూచించింది. ప్రతి నెలా 30,000 రూపాయల మొత్తాన్ని పరిహారంగా నిర్ణయించాలని ధర్మాసనం ఆదేశించింది. ఇది ఒక నూతన ప్రాథమిక సూత్రంగా అమలులోకి వస్తుందని, ఇప్పటికే ఉన్న పరిహార నిబంధనలకు ఇది అదనపు అంశమని కోర్టు స్పష్టం చేసింది. ఈ తాజా తీర్పు.. 2024లో పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఇచ్చిన ఒక తీర్పుపై దాఖలైన అప్పీల్ పిటిషన్ విచారణ సందర్భంగా వెలువడింది. 2001లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, అప్పట్లో ఆమె కుటుంబానికి హైకోర్టు సుమారు ఎనిమిది లక్షల రూపాయల పరిహారాన్ని మంజూరు చేసింది. ఈ కేసులో న్యాయపరమైన సవరణలు చేస్తూ, బాధితుల కుటుంబాలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.






# జంట హత్యల కేసులో మలుపు

(మొదటి పేజీ తరువాయి)

అవసరాల కోసం పలువురి వద్ద భారీ మొత్తంలో అప్పులు చేశారు. ఈ క్రమంలోనే మృతులైన ఇద్దరు మహిళల వద్ద కూడా పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నారు. అయితే గత కొంతకాలంగా ఆ బాధిత మహిళలు తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలంటూ కరీమాబీపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. రోజురోజుకూ బాధితుల నుంచి ఒత్తిడి పెరుగుతుండటంతో.. వారిని శాశ్వతంగా అడ్డు తప్పిస్తే ఆ అప్పులు తీర్చాల్సిన అవసరం ఉండదని కరీమాబీ దంపతులు ఒక క్రూరమైన పథకానికి స్కెచ్ వేశారు.

కేవలం ఆ ఇద్దరు మహిళలనే కాకుండా తమను అప్పు అడుగుతున్న మొత్తం ఎనిమిది మందిని దారుణంగా హతమార్చాలని ఈ దంపతులు ప్లాన్ చేశారు. అందులో భాగంగానే మొదటగా ఈ ఇద్దరు మహిళలను టార్గెట్ చేశారు. అప్పు డబ్బులు మొత్తం ఒకేసారి ఇచ్చేస్తానని నమ్మబలికి.. వారిని మొయినాబాద్‌లోని ఒక ఫామ్‌హౌస్‌కు రప్పించారు. అయితే బాధిత మహిళలు ఫామ్‌హౌస్‌కు చేరుకునే సమయానికే కరీమాబీ తన ప్రియులైన రెహమాన్, నయీమ్‌లను అక్కడ సిద్ధంగా ఉంచింది. అందరూ కలిసి మాట్లాడుతుండగానే.. పథకం ప్రకారం నయీమ్, రెహమాన్ ఒక్కసారిగా ఆ మహిళలపై దాడికి తెగబడ్డారు. వారికి కరీమాబీ కూడా తోడవడంతో.. ముగ్గురు కలిసి ఆ ఇద్దరు మహిళలను అతి కిరాతకంగా హతమార్చారు. అనంతరం ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు, ఆ శవాలను ఫామ్‌హౌస్ ఆవరణలోనే గుంత తీసి పూడ్చి పెట్టి అక్కడి నుంచి పరారయ్యారు.

మహిళలు కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదృశ్యం కేసు నమోదు చేసిన పోలీసులు.. సాంకేతిక ఆధారాల సహాయంతో కరీమాబీ కదలికలపై నిఘా పెట్టారు. అనుమానంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా.. నయీమ్, రెహమాన్‌ల పేర్లతో సహా పూర్తి క్రైమ్ స్టోరీ బయటపడింది. నిందితులు చూపిన గుర్తుల ఆధారంగా ఫామ్‌హౌస్ పరిసరాల్లో పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో



ఉన్న బాధిత మహిళల మృతదేహాలను పోలీసులు వెలికితీశారు. ఆ తర్వాత నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# మందగించిన రుతుపవనాలు

(మొదటి పేజీ తరువాయి)

లోటు వర్షపాతం నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. రాష్ట్రానికి వచ్చిన నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణ- హైదరాబాద్ పరిధిలో నిలిచిపోయే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు వెల్లడించారు. జూన్ 17 వరకు ఉత్తర, ఈశాన్య తెలంగాణ వైపునకు ముందుకు కదలే అవకాశాలు తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనపడటం వల్ల జూన్ 17 వరకు తెలంగాణలో ఎండల తీవ్రత పెరుగనుందని హెచ్చరించారు. దీంతో ఉరుములు, మెరుపులతో కూడిన చెదురు ముదురు వర్షాలు కురుస్తాయని తెలిపారు. జూన్ 18 తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని, దీని ప్రభావం వల్ల 19-23 తేదీల మధ్య తెలంగాణలో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. అలాగే రాష్ట్రంలో రానున్న 3 రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో ఎటువంటి మార్పులు ఉండవని తెలిపింది. రెండు రోజులుగా కొనసాగుతున్న వర్షాలు.. ఈ రోజు, రేపు కొనసాగుతాయని.. అదే సమయంలో రుతుపవనాలు నిలిచిన కారణంగా... ఎండల ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# పీపుల్స్ డైరీపై పరువు నష్టం దావా వేయడం సిగ్గుమాలిన చర్య

**ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇసుకల వెంకన్న**



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజల గొంతుకగా పనిచేస్తున్న పీపుల్స్ డైరీ పత్రిక పై ఆర్టిఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ పరువు నష్టం దావా వేయడం సిగ్గుమాలిన చర్య అని ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇసుకల వెంకన్న తీవ్రంగా ఖండించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం మీడియా బాధ్యత అని అన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రచురించినందుకు మీడియా సంస్థలను బెదిరించేలా పరువు నష్టం కేసులు పెట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే మీడియా సంస్థలపై ఒత్తిడి తీసుకురావడానికి చేసే ప్రయత్నాలను ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు ఖండించాలని వెంకన్న పిలుపునిచ్చారు. మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పీపుల్స్ డైరీకి తమ పూర్తి సంఘీభావం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# భారత నౌకపై అమెరికా దాడి

(మొదటి పేజీ తరువాయి)

రవాణా చేస్తున్నందున ఈ దాడులు చేసినట్లు పేర్కొంది. హార్ముజ్ జలసంధి ప్రస్తుతం తమ ఆధీనంలో ఉందని వివరించింది. సెట్టెబెల్లో నౌక పదే పదే ఆదేశాలను ధిక్కరించడంతో, తమ యుద్ధ విమానం దాని ఇంజిన్ రూమ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించినట్లు వివరించింది.

ఈ ఘటనపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా సైనిక చర్యను ఖండిస్తూ, ఢిల్లీలోని అమెరికా మిషన్ డిప్యూటీ చీఫ్‌కు భారత్ సమన్లు జారీ చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, అమెరికా చార్జ్ డి అఫైర్స్ జేసన్ మీక్స్‌కు సమన్లు ఇచ్చారు. తన కార్యాలయానికి పిలిపించి వివరణ తీసుకన్నారు. ఈ ఘటనపై భారత్ తరపున తీవ్ర నిరసన తెలియజేశారు. భారతీయుల భద్రత విషయంలో దేశం తీవ్ర ఆందోళన చెందుతోందని అటు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ కూడా స్పష్టం చేసింది. జూన్ 9వ తేదీ రాత్రి 11:14 నిమిషాలకు ఈ దాడి జరిగినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. పలావు జెండాను కలిగి ఉన్న సెట్టెబెల్లో నౌకను అడ్డుకునే క్రమంలో సిబ్బంది అమెరికా దళాల సూచనలను పాటించనందునే ఈ చర్య అని పేర్కొంది. నౌక ప్రయాణిస్తున్న క్రమంలో దానిని నిలిపివేసేందుకు, హాని కలిగించకుండా ఉండేందుకు ఈ ఖచ్చితమైన దాడిని చేపట్టినట్లు అమెరికా సమర్థించుకుంది.

# 824కు పెరగనున్న ఎంపీ స్థానాలు!

(మొదటి పేజీ తరువాయి)

పునర్విభజించాలని నివేదిక పేర్కొంది. వీటిలో 59 నియోజకవర్గాలను రెండు భాగాలుగా, 111 నియోజకవర్గాలను మూడు భాగాలుగా విభజించే అవకాశం ఉందని వెల్లడించింది. కొత్త ప్రతిపాదనల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఎంపీ స్థానాల సంఖ్య గణనీయంగా పెరగనుంది. అయితే మొత్తం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్య శాతం ప్రస్తుతం ఉన్న 23.7 శాతం స్థాయిలోనే కొనసాగించేలా ప్రతిపాదనలు రూపొందించారు. కేరళలో ప్రస్తుతం ఉన్న 20 స్థానాలు 30కు, తమిళనాడులో 39 స్థానాలు 59కు పెరిగే అవకాశం ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కూడా అదనపు లోక్‌సభ స్థానాలు లభించే అవకాశముంది.



దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 80 స్థానాలు 120కు పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. చిన్న నియోజకవర్గాల ఏర్పాటు వల్ల ప్రజాప్రాతినిధ్యం మరింత మెరుగుపడటంతో పాటు దేశవ్యాప్తంగా ఓటింగ్ శాతం సుమారు 2.3 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక సలహా మండలి అంచనా వేసింది.

# ఆర్యవైశ్యులు సమాజసేవలో ముందుండాలి

**పీపుల్స్‌డైరీ - మడికొండ :** ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలని ఆర్యవైశ్య ఫెడరేషన్ ఫెడరేషన్ జాతీయ నాయకుడు గట్టు మహేష్ బాబు అన్నారు. గురువారం మడికొండలోని వాసవి ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి గట్టు మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులంతా ఒక్క తాటిపైకి వచ్చి సమాజ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య సంఘం మడికొండ ఆధ్వర్యంలో నిర్మించిన ఫంక్షనల్ మొదటి అంతస్తును ఉదహరిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొంతుల సమ్మయ్య ప్రవీణ్ సూర్య ప్రకాష్ జ్ఞానేశ్వర్ ఉపేందర్ సోమేశ్వర్ సూర్య ప్రకాష్ ఆర్యవైశ్య మహిళా నాయకురాలు అంజనేదేవి పాల్గొన్నారు



# హైదరాబాద్ వాసులకు అలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్.

2. ఓ అండ్ ఎం డివిజన్ 22: బీరంగూడ, అమీన్ పూర్, భాగ్యనగర్ కాలనీ.
3. ట్రాన్స్ మిషన్ డివిజన్ 2: ఆఫ్ టేక్ పాయింట్స్, బల్క్ కనెక్షన్లు.
4. ఓ అండ్ ఎం డివిజన్ 6: ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్.
5. ఓ అండ్ ఎం డివిజన్ 9: కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ ప్రగతి నగర్

కాబట్టి.. పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని వాటర్ బోర్డు అధికారులు సూచించారు.

# ఆర్వీఎం, ఎయిమ్స్ ఆసుపత్రులకు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలి

### మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు బీజేపీ నేతల వినతి



**మేడ్చల్, జూన్ 11(పీపుల్స్ డైరీ) :** పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వంటిమామిడిలోని ఆర్వీఎం ఆసుపత్రి, బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రులకు బస్సు సర్వీసులు నడపాలని కోరుతూ బీజేపీ నాయకులు మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేడ్చల్ పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య సేవల కోసం అధిక సంఖ్యలో ఆర్వీఎం, ఎయిమ్స్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన రోగులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ఈ ఆసుపత్రులకు వెళ్తున్నప్పటికీ, సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రులకు నేరుగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తే రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే ఈ అంశంపై డిపో మేనేజర్ స్పందించిన తీరు పట్ల బీజేపీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అంది ంచాల్సిన అధికారులు ప్రజల సమస్యలను, ప్రజా క్షేత్రంలో పనిచేసే నాయకుల సూచనలను నిర్లక్ష్యం చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఇలాంటి ధోరణి కొనసాగితే సంస్థ విశ్వసనీయత దెబ్బతినడంతో పాటు ప్రజల నమ్మకాన్ని కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, వైద్య అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని ఆర్వీఎం మరియు ఎయిమ్స్ ఆసుపత్రులకు ప్రత్యేక బస్సు సర్వీసులు ప్రారంభించాలని వారు మరోసారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సీహెచ్ శ్రీనివాస్ గౌడ్, జాకట్ ప్రేమ్ దాస్, మహేష్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శి విష్ణుమూర్తి గౌడ్, వంశీధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవ రెడ్డి, గొప్ప నాగరాజు, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాకు అధికారుల అండదండలు?

- ఫిర్యాదు చేస్తే స్పందించిన నాధుడే కారువు.
- గత వారం రోజులుగా మట్టి తరలిస్తున్న చడి చప్పుడు లేదు.
- అధికారుల ప్రగల్భాలు ప్రకటనల వరకేనా?
- మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉన్నట్టా, లేనట్టా.?



**రేగొండ జూన్ 11 పీపుల్స్ డైరీ :** గత పది పదిహేను రోజులు గా గుట్టు చప్పుడు కాకుండా చెరువు మట్టి ఇటుక బట్టి కి తరలిస్తున్నరని సంబంధిత శాఖ అధికారులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు. మట్టిని తరలించే అక్రమార్కులు రాత్రి పగలు తేడా లేకుండా కొన్ని వందల టిప్పర్ల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారుల నుండి అనుమతులు పొందకుండానే ఎదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా జరుపుతుండగా మైనింగ్ రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ అధికారులు శిలా విగ్రహాలుగా ఉండిపోతున్నారే తప్ప ఫిర్యాదులు చేసిన పట్టించుకునే నాధుడే కరువ-య్యారు. పూర్తి వివరాలలోకి వెళ్తే.. రేగొండ మండలం దమ్మన్న పేట, చెన్నపూర్, రూపిరెడ్డి పల్లి గ్రామాలలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు నుండి పెద్ద ఎత్తున అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరుగుతున్న అధికారులు నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. దమ్మన్న పేట శనికుంట చెరువు నుండి గత వారం రోజులుగా చైన్ మిషన్ జెసిబి తో , 2000 ట్రిప్పులు రాత్రి పగలు తేడా లేకుండా పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్నారు. ప్రధాన రహదారి గుండా ఏదేచ్ఛగా పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తున్న ఒక్క అధికారి కూడ పట్టించుకోకుండా ప్రధాన రహదారి పై తీరుగుతు పట్టించుకోకుండా పోవడం ఏమిటా అని ప్రజలు ఆగ్రహం వెక్తం చేస్తున్నా మట్టి తరలింపు విషయంపై సంబంధిత శాఖ మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పలుమార్లు పత్రికల్లో ప్రచుర్యం అయ్యిన ఏ అధికారి కూడా స్పందించడం (ఫోన్ ఎత్తడం లేదు) లేదంటూ ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మాత్రం సంబంధిత శాఖ అధికారులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే చర్యలు తీసుకుంటామంటూ చెప్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఈ అక్రమ మట్టి తరలింపు అడ్డుకోవాలని, మట్టి మాఫియా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు.

# కండ్లకోయలో వైభవంగా బొడ్రాయి 3వ వార్షికోత్సవ వేడుకలు



**మేడ్చల్, జూన్ 11(పీపుల్స్ డైరీ) :** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయ పట్టణంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన 3వ వార్షికోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పెద్దల ఆధ్వర్యంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్ర మాలు ప్రారంభమయ్యాయి. వేద పండితులు శాస్త్రోక్తంగా మంత్రోచ్ఛారణల మధ్య పంచామృ తాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయిని పూలతో అందంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పెద్దలు మాట్లాడుతూ బొడ్రాయి అమ్మవారి అనుగ్రహంతో గుండ్లపోచంపల్లి డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. అలాగే పట్టణానికి ఎలాంటి అపశకునాలు, విపత్తులు సంభవి ంచకుండా ప్రజలంతా ఐకమత్యంతో, ప్రశాంతంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు, వృద్ధులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు భక్తి, శ్రద్ధ, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కండ్లకోయ మాజీ సర్పంచ్ కందాడి నరేందర్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సముద్రాల హంసరాణి కృష్ణగౌడ్, రాజేందర్, తలారి వెంకటేష్, ఎంబీ రాజు, పెంటయ్య, శివ, శ్రీకాంత్, ప్రభాకర్, మహేందర్, బిక్షపతి, స్థానిక నాయకులు, వార్డు ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పట్టణవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం.. తక్షణ పరిష్కారం కోరిన కాలనీవాసులు



**మేడ్చల్, జూన్ 10(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలోని వెంకట్రామయ్య కాలనీ ఫేజ్-2లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా వేధిస్తోందని స్థానిక నివాసి సలీం ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సలీం తెలిపిన వివరాల ప్రకారం, తన ఇంటికి ఎదురుగా నివసిస్తున్న ఓ వ్యక్తి డ్రైనేజీ లైన్‌ను తెరవడంతో మురుగు నీరు నిరంతరం రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తోంది. దీంతో కాలనీలో దుర్వాసన వ్యాపించడంతో పాటు ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంట ున్నారు. ముఖ్యంగా చిన్నా రులు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. రోడ్డుపై మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే పరిస్థితులు నెలకొన్నాయని సలీం ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితమే మేడ్చల్ డిప్యూటీ కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించిన సలీం, వెంటనే సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే ఫిర్యాదుపై చర్యలు ఎందుకు తీసుకోలేదో



ప్రజలకు అధికారులు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో స్థానికులు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా మున్సిపల్, పారిశుద్ధ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# మైనర్ అమ్మాయిని రేప్ చేసి చంపిన గౌస్ పాషా ను వేంటనే ఎన్ కౌంటర్ చేయాలి

- రాష్ట్రంలో రజకులకు రక్షణ కరువైంది
- మొన్న కుమ్మెర... నేడు ఖమ్మంలో
- పర్వతాల లాలయ్య ములుగు జిల్లా రజక సంఘం కన్వీనర్

**ఏటూరు నాగారం జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా, తల్లంపాడు గ్రామానికి చెందిన హిందూ (చాకలి కులస్థుల) దంపతుల 12 ఏళ్ల చిన్నారి తో కలిసి. ఖమ్మం రాపర్తి నగర్ లోని జి ఫ్రైడ్ అపార్ట్మెంట్లో పనిచేసుకుంటున్న వారి తాత అమ్మమ్మ గార్ల దగ్గరకు వేసవి సెలవులకు రావడం జరిగింది. అదే అపార్ట్మెంట్లో 2వ ఫ్లోర్ లో ఉ ంటున్న 42 ఏళ్ల వయసున్న గౌస్ పాషా ఆ చిన్నారిని అదే అపార్ట్మెంట్ పైకి తీసుకువెళ్లి రెండు చేతులు కట్టివేసి అత్యాచారం చేసి అత్యంత హేయంగా ఇబ్బందులకు గురిచేయడం జరిగింది. బయట వారికి తెలుస్తుందని భయంతో, తప్పును దాచి పెట్టే నెపంతో ఆ చిన్నారిని చంపేద్దామని అపార్ట్మెంట్ పైనుండి కిందికి తోసెయ్యడంతో ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం అత్యంత విషమంగా ఉంది. అమ్మాయి శరీరం లోపల అవయవాలన్నీ కూడా విరిగిపోయిన పరిస్థితి. ఈ నేరానికి పాల్పడిన మానవ మృగమైన గౌస్ పాషా ను ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేవలం పొక్సో కేసు నమోదు చేసి పోలీసులే నిందితుడికి రక్షణ కల్పిస్తున్నారు. అటువంటి కిరాత కున్ని వెంటనే ఉరితీయాలని, లేకుంటే రాజకీయ అండదండలతో బయటికి వస్తాడని వెంటనే ఎన్కౌంటర్ లేదా ఉరిశిక్ష వేసి మళ్లీ రజకుల ఆడపిల్లల జోలికి ఎవరు రాకుండా శిక్షించాలని డిమాండ్ ములుగు జిల్లా కన్వీనర్



గా డిమాండ్ చేస్తున్నారు..

# ఘనంగా స్వర్గీయ ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కుసుమ జగదీశ్వర్ 3వ, వర్ధంతి




**ఏటూరు నాగారం జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** స్వర్గీయ ములుగు జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ములుగు జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ 3వ, వర్ధంతి సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గురువారం తెలంగాణ తల్లి విగ్రహం ముందు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహా రావు ఆదేశం మేరకు ఏటూరునాగారం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల కమిటీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మాజీ ఎం.పీ.పీ., తూరం పద్మ, సయ్యద్ సర్దార్ పాషా, సప్పిడి.రామనరసయ్య, కావిరి చిన్నికృష్ణ, వావిలాల రాంబాబు, లొటపెటల రాజేష్, కొండాయిజచిన్ని, కాళ్ల రామకృష్ణ, మాజీ ఎం.పీ.టీ.సీ బెడిక రమేష్, తాళ్లపల్లి మోహన్, పాలకుర్తి విజయ్, తాళ్లపల్లి.కుమార్, గండేపల్లి నాగరాజు, చిలుముల రాంబాబు, బక్కయ్య మరియు బి.ఆ.ర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

### మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు పెద్దపీట వేస్తున్నదని, మహిళలను కోటీ శ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని ఆరు మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, భవనాలు నిర్మాణాలు పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు-రుణాల నిర్వహణ, జీవనోపాధి కార్యకలాపాల అమలుకు శాశ్వత కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయని అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు- కారు ఢీ -ఇద్దరికీ తీవ్ర గాయాలు



**రేగొండ,జూన్ 11పీపుల్స్ డైరీ :** ఆర్టీసీ బస్సు కారు ఢీకొన్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం భాగీర్తిపేట, భూపాలపల్లి ప్రధాన రహదారిపై కొడవటశీచ ఆర్చి సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం భూపాలపల్లి వైపు వెళుతున్న కారు పరకాల వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఒకదాని కొకటి ఎదురుదురుగా ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న భూపాలపల్లి (డిటిఓ) కార్యాలయ అధికారులు రజిత, లక్ష్మి ప్రమాదంలో గాయపడ్డారు. ప్రమాదం అనంతరం స్థానికులు 108 కి ఫోన్ చేయగా వీరిని సమీప పరకాల సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సు కార్ నువ్వ డీ కొట్టడంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జ యింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రధానికి గల కారణాలు సేకరిరిస్తున్నట్టు ఎస్సై సుధాకర్ తెలిపారు.

# లింగ నిర్దారణ పరీక్షలు చట్టరీత్యా నేరం




**భూపాలపల్లి జూన్ 11 పీపుల్స్ డైరీ :** గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వ ర్యంలో పీసీ పీఎన్‌డీటీ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు అమలుపై వైద్య, పోలీస్, ఐఎంఏ, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీసీ పీఎన్‌డీటీ చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ వైద్య సంస్థలు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా. కె.ఎస్. కిరణ్, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సదానందం, డిప్యూటీ వైద్యాధికారి డా. శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శుక్రవారం, 12 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 100


# కలెక్టర్ ను కలిసిన బదిలీపై వెళ్లిన అధికారులు



**పీపుల్స్ డైరీ,భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన పలువురు అధికారులు గురువారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. జగిత్యాల జిల్లాకు జిల్లా రవాణా శాఖ అధికారిగా బదిలీపై వెళ్లిన మహమ్మద్ సంధాని,క్వాలిటీ కంట్రోల్ ఈఈగా నియమితులైన భూపాలపల్లి డివిజన్ ఈఈ బసవ ప్రసాద్, పరకాల ఉద్యాన అధికారిగా నియమితులైన జిల్లా ఉద్యాన అధికారి సునీల్ కుమార్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో ఆయా అధికారులు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తమ తమ శాఖల్లో సమర్థవంతంగా పనిచేసి జిల్లా అభివృద్ధికి సహకరించినందుకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కొత్త బాధ్యతల్లో అదే నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు..

# ఉపాధి హామీ కూలీకి గాయాలు.



**శంకరపట్నం జూన్: 11 పీపుల్స్ డైరీ:** మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన జన్నారపు కనకయ్య 65 తన భార్య నీలమ్మతో కలిసి రోజు వారి పనిలో భాగంగా చెరువులో ఉపాధి హామీ పనికి వెళ్లి పనిచేస్తుండగా కాలు అదుపుతప్పి కింద పడడంతో కుడికాలు తుంటి భాగంలో విరిగింది. అది చూసిన మిగతా ఉపాధి హామీ కూలీలు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి పైలెట్ మతి గోపికృష్ణ సంఘటన స్థలానికి హుటా హుటిన చేరుకొని క్షతగాత్రున్ని అం బులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

# బస్ స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

**ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి..ముల్కనూర్ బస్టాండ్ సందర్శన...**




**భీమదేవరపల్లి, జూన్ 11 (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఆర్టీసీ బస్ స్టేషన్‌ను ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి గురువారం సందర్శించారు. బస్ స్టేషన్‌లోని మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఆయన, బస్ స్టేషన్‌ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులతో మాట్లాడిన నాగిరెడ్డి, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బస్ స్టేషన్ అభివృద్ధి ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి,మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ చిటుకూరి అనిల్, గణవేన కొమురయ్య, చిటుకూరి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ఫిట్‌నెస్ లేని వాహనాలు, పన్నుల ఎగవేతదారులపై కొరడా**



**భీమదేవరపల్లి, జూన్ 11(పీపుల్స్ డైరీ ) :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకంగా చేపట్టిన విజిలెన్స్ డ్రైవ్‌లో భాగంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఆర్టీఏ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐ అపర్ణ మాట్లాడుతూ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా, ఇన్సూరెన్స్, ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడమే ఈ తనిఖీల ఉద్దేశమని తెలిపారు. పన్నులు ఎగవేస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తనిఖీల్లో పలు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల పత్రాలు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు జరిమానాలు విధించారు. అన్ని వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ కాపీలు వెంట ఉంచుకోవాలని సూచించారు.. ఈ తనిఖీల్లో జీఎంవీఐ వేణుగోపాల్,

ఏం వీ ఐ శ్రావ్య, హోంగార్డులు పాల్గొన్నారు..

# ప్రధాని మోదీ 12 ఏళ్ల సుపరిపాలనకు మేడ్చల్‌లో ప్రత్యేక పూజలు

- శ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో బీజేపీ నాయకుల ప్రార్థనలు



**మేడ్చల్, జూన్ 11(పీపుల్స్ డైరీ):-** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోదీ దేశానికి మరింత కాలం సేవలందించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ సందర్భంగా జల్లి శైలజ హరినాథ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై మరింత బలమైన దేశంగా ఎదుగుతోందన్నారు. గత 12 సంవత్సరాల్లో పేదల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విప్లవం, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ఠ పెంపు వంటి అనేక రంగాల్లో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, జిల్లా కోశాధికారి లవంగ శ్రీకాంత్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాగం అర్జున్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కానుకంటి వంశీ విజయ్ వంజరి, ఉపాధ్యక్షులు మైసరి రాజు వంజరి, సర్వేశ్వర్ రెడ్డి, కార్యదర్శి డీ. సాయి, సీనియర్ నాయకులు ధాత్రిక లక్ష్మణ్ వంజరి, చెరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, చీర్ల సత్యనారాయణ, వేముల సత్యనారా యణ రెడ్డి, మహేష్ గౌలికర్, జకట బాబురాజు తదితరు లు పాల్గొన్నారు. ప్రధాని మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మేడ్చల్‌లో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు భక్తి, దేశభక్తి భావనలను ప్రతిబింబించాయి. నాయకులు ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలుపుతూ దేశం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# రైతులను రాజులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి రైతు పంట మార్పిడి చేసుకోవాలి
- దేశానికి రైతులే వెన్నెముక
- ఆయిల్ ఫామ్ పంట వేయండి :అధిక లాభాలు పొందండి : మంత్రి సీతక్క




**ఏటూరు నాగారం జూన్ 11 (పీపుల్స్ డైరీ):** రాష్ట్రంలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులను రాజులు చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రైతులు పంట మార్పిడి చేసుకొని పలు రకాల పంటలను పండిస్తే అధిక లాభాలు పొందవచ్చని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా సన్న వడ్లను పండించిన రైతులకు మద్దతు ధర ఇవ్వడమే కాకుండా క్వింటాలు వరి ధాన్యానికి ఐదు వందల రూపాయల అదనపు బోనస్ ఇచ్చి రైతులను ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేశామని అన్నారు. గురువారం ములుగు జిల్లా గోవిందరావుపేటలోని పి.ఎస్.ఆర్ గార్డెన్స్ లో జిల్లా స్థాయి కిసాన్ మేళా, సాంకేతిక సదస్సు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన జరుగగా మంత్రితో పాటు ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు ఉచిత కరెంట్ అందించగా నేడు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఎక్కువ మొత్తంలో అధిక ధాన్యం పండినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మద్దతు ధర అందించి నిలువ చేసిందని, రైతులు ప్రతిసారి ఒకే పంటను వేయకుండా పలు రకాల పంటలు పండించి ఆదాయం పొందాలని సూచించారు. దేశానికి రైతులే వెన్నెముకని, రైతు లేకపోతే ఆహార కొరత ఏర్పడి ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. రానున్న వ్యవసాయ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎరువులు, విత్తనాల కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రస్తుత కాలంలో ఆయిల్ ఫామ్ పంటకు అధిక ప్రాధాన్యత ఉందని, ఖర్చు తక్కువ ఎక్కువ లాభంతో ఉండే ఈ పంటను రైతులు పండించాలని సూచించారు. పలు రకాల పంటలను పండించిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మార్క్ ఫెడ్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నదని, అవగాహన లేకుండా కొందరు రైతులు ఇష్టానుసారంగా ఫర్టిలైజర్, ఎరువులు వాడటం వల్ల భూమి బలహీనత పడుతున్నదని అన్నారు. ఇప్పటికైనా ప్రతి రైతు పంట మార్పిడి చేసుకుని పంటలు పండించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్, ఉద్యన శాఖ అధికారి సంజీవరావు, ఆత్మ చైర్మన్లు కొండం రవీందర్ రెడ్డి, కర్ల అరుణ, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమలా ఏకాదశి వేళ హేమాద్రి ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం

- శ్రీసరస్వతి--శ్రీహయగ్రీవ మూల మంత్ర హోమం ఘనంగానిర్వహణ
- శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



**మేడ్చల్ జూన్ 11(పీపుల్స్ డైరీ):** కమలా ఏకాదశి సందర్భంగా రాంపల్లిదాయరలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో కళకళ లాడింది. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీసరస్వతి--శ్రీహయగ్రీవ స్వామి మూల మంత్ర హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ హోమంలో నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులు విద్యలో రాణించాలని, జ్ఞానవృద్ధి, స్మరణశక్తి, మేధస్సు పెంపొందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన హోమ కార్యక్రమ ంలో వందలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. హోమం అనంతరం భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమం భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. ఈ సందర్భ ంగా మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీవారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి స్వామివారి శేషవస్త్రంతో రంజిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. కమలా ఏకాదశి సందర్భంగా నిర్వహించిన శ్రీసరస్వతి--శ్రీహయగ్రీవ మూల మంత్ర హోమం, ప్రముఖుల దర్శనంతో హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా నిలిచింది.


# భూ సమస్యలు త్వరిత గతిన పరిష్కారించాలి-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జూన్ 11 పీపుల్స్ డైరీ :** జిల్లాలో బల్క్ భూములు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి రెవెన్యూ అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా సర్టిఫికేట్లు జారీ తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా కేసులు మరియు ప్రజల నుంచి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులపై వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు బుల్క్ భూముల సర్వే జరుగుతున్నదని తెలిపారు. సర్వే లో వేగం పెంచి నివేదికలు అందచేయాలని స్పష్టం చేశారు. సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరిం చాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లు త్వరిత గతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీ సేవా కేంద్రాల ద్వారా జారీ చేసే సర్టిఫికేట్లు జాప్యం లేకుండా సత్వరం జారీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్నందున ఆలస్యానికి తావు లేకుండా జారీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనం కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, భూపాలపల్లి కాటారం డివిజన్ ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలి

**వీణవంక జూన్ 11( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాడసాధవరెడ్డి మూసి పట్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని ఎంపీ ఆర్ గార్డెన్లో జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బూతు లెవెల్ నాయకులతో పాటు టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను గురించి వివరించడం జరుగుతు ందని వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు తో పాటు గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాకేష్ హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జడల రమేష్, రాయిశెట్టి శ్రీనివాస్, కామిడీ శ్రీనివాస్ రెడ్డి మహిపాల్ రెడ్డి,మర్రి స్వామి రాజేంద్రప్రసాద్ శ్రీకాంత్ కాసర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# విద్య పేరుతో దోపిడీ.. ఫీజుల మోతతో తల్లిదండ్రుల విలవిల

- **జూన్ నెల వచ్చిందంటే అడ్మిషన్ల హడావిడి.. కానీ కుటుంబాలకు ఆర్థిక కష్టాల ఆరంభం**




**మేడ్చల్, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** విద్య అనేది ప్రతి పిల్లవాడి హక్కు. సమాజ అభివృద్ధికి విద్యే పునాది. అయితే నేటి పరిస్థితుల్లో విద్య సేవగా కాకుండా వ్యాపారంగా మారుతోందనే విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే జూన్ నెలలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ఫీజుల భారంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఒకప్పుడు విద్యార్థులను ఆకర్షించేందుకు మంచి బోధన, క్రమశిక్షణ, ఫలితాలను ప్రధానంగా పరిగణించిన విద్యాసంస్థలు ఇప్పుడు ఆధునిక భవనాలు, ఆకర్షణీయ ప్రకటనలు, ఇంటర్నేషనల్ ట్యాగ్‌లతో పోటీ పడుతున్నాయి. ఈ పోటీలో చివరకు నష్టపోతున్నది మాత్రం సాధారణ తల్లిదండ్రులే.

**ఫీజుల పేరుతో భారీ వసూళ్లు**

ప్రస్తుతం చాలా ప్రైవేట్ పాఠశాలలు ట్యూషన్ ఫీజులతో పాటు అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, స్మార్ట్ క్లాస్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు వంటి అనేక పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నాయి. ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. దీంతో మధ్యతరగతి, పేద కుటుంబాలు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నాయి.

**పుస్తకాలు, యూనిఫాంలలో దందా**

కొన్ని విద్యాసంస్థలు తల్లి దండ్రులను నిర్దిష్ట షాపుల నుంచే పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ అదనపు ఆదాయం పొందుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఒక విద్యార్థికి అవసరమైన పుస్తకాలు, యూనిఫాంల కోసం వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నేషనల్ పేరుతో ఆకర్షణ ఇటీవల "ఇంటర్నేషనల్ స్కూల్", "గ్లోబల్ అకాడమీ", "వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్" వంటి పేర్లతో అనేక పాఠశాలలు ప్రచారం చేస్తున్నాయి. అయితే అన్ని విద్యాసంస్థలకు సంబంధిత గుర్తింపులు, అనుమతులు ఉన్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొందరు నిర్వాహకులు సీబీఎస్ఈ లేదా ఇతర బోర్డుల పూర్తి అనుమతులు లేకుండానే ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మౌలిక వసతుల లోపాలు భారీ ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని విద్యాసంస్థల్లో తగిన ఆట స్థలాలు, భద్రతా ప్రమాణాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తు పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ, నాణ్యమైన సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపిస్తోందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిద్ర మత్తులో అధికార యంత్రాంగం ప్రతి ఏడాది ఫీజుల పెంపు, అదనపు వసూళ్లపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిబంధనలను ఉల్లంఘించే విద్యాసంస్థలపై తనిఖీలు, చర్యలు అరుదుగా కనిపిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ఫీజుల నియంత్రణకు చట్టం అవసరం విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రభుత్వం స్పష్టమైన ఫీజుల నియంత్రణ విధానం తీసుకురావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పుస్తకాలు, యూనిఫాంల బలవంతపు విక్రయాలను అరికట్టడంతో పాటు ప్రతి విద్యాసంస్థ ఫీజు నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచే విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**విద్య హక్కా.. వ్యాపారమా?**

ప్రతి కుటుంబం తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కోరుకుంటుంది. అయితే విద్య ఖర్చులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఆ కల నెరవేర్చడం చాలా కుటుంబాలకు భారంగా మారుతోంది. విద్య అనేది సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి. అలాంటి విద్య వ్యాపారంగా మారితే సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉంది. అందుకే విద్యారంగంలో పారదర్శకత, బాధ్యత, నియంత్రణ అవసరమని విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

# సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలి

- **ప్రభుత్వానికి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**

**హుజురాబాద్, జూన్ 11, (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో అనేక ఖాళీలు ఉన్నప్పటికీ, సర్వేయర్లకు సంవత్సరాలుగా పదోన్నతులు కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తోందని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్-నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హుజురాబాద్ నుండి ఒక ప్రకటన ద్వారా తెలియ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులకు లేఖలు రాసినట్లు తెలిపారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో డిప్యూటీ సర్వే అధికారుల పోస్టులు పెద్ద ఎత్తున ఖాళీగా ఉన్నాయని, కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత పలువురు అధికారులు ఒకేసారి రెండు, మూడు మండలాలకు ఇన్‌చార్జిలుగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శాఖలో ఉన్న ఖాళీలను, ఉద్యోగుల సీనియార్టీని పరిగణనలోకి తీసుకుని సర్వేయర్లకు డిప్యూటీ సర్వే అధికారులుగా వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే రోస్టర్ పాయింట్లు, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను కూడా భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది సర్వేయర్లు ఎన్నో సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారని, వారి సేవలను గుర్తించి తగిన న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎండా,



వానా తేడా లేకుండా ప్రజలకు సేవలందిస్తూ, భూ సర్వేలు నిర్వహిస్తున్న సర్వేయర్లు మరియు డిప్యూటీ సర్వేయర్ల సేవలను ప్రభుత్వం గుర్తించి ఖాళీ పోస్టులను భర్తీ చేయడంతో పాటు పదోన్నతులు కల్పించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు.

# అశ్రు నయనాల మధ్య డాక్టర్ కంభం వెంకట్ రాజ్ అంత్యక్రియలు

- **నివాళులు అర్పించిన డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎంపీ ఈటల రాజేందర్, కాసాని జ్ఞానేశ్వర్**



**మేడ్చల్, జూన్ 11(పీపుల్స్ డైరీ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సామాజిక సేవకుడు డాక్టర్ కంభం వెంకట్ రాజ్ అంత్యక్రియలు గురువారం అశ్రు నయనాల మధ్య నిర్వహించబడ్డాయి. గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున నగరంలోని తన నివాసంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. డాక్టర్ కంభం వెంకట్ రాజ్ భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామంలో ఉన్న వారి వ్యవసాయ క్షేత్రానికి తరలించారు. అక్కడ ఆయనకు కుటుంబ సభ్యులు, అభిమానులు, గ్రామస్తులు తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితర ప్రముఖులు విచ్చేసి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ కంభం వెంకట్ రాజ్ పూడూరు గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. విద్య, సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పూడూరు-కిష్టాపూర్ డివిజన్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. డాక్టర్ కంభం వెంకట్ రాజ్ మృతి పూడూరు గ్రామానికి మాత్రమే కాకుండా మేడ్చల్ మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని నాయకులు, గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ప్రజల మధ్య మమేకమై సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన సేవలను చిరకాలం గుర్తుంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కార్పొరేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిన్నంగి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పెంట రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పీసరి శ్రీనివాస్ రెడ్డి, బాబు యాదవ్, దేవేందర్ రెడ్డి, సింగరేణి సుగుణమ్మ, దుద్దు సంజీవరావు, బండారి నరేందర్, మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య, నీరుడి రఘు, బాల మల్లేష్, ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి, ఎండీ ఆరిఫ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, సద్ది సుదర్శన్ రెడ్డి, మల్లికార్జున్ ముదిరాజ్, కోలా వెంకటేష్, శేఖర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, శేషికుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. డాక్టర్ కంభం వెంకట్ రాజ్ సేవలు చిరస్మరణీయం ప్రజా సేవే ధ్యేయంగా రాజకీయాల్లో కొనసాగిన డాక్టర్ కంభం వెంకట్ రాజ్, పూడూరు గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆయన మరణంతో మేడ్చల్ ప్రాంతం ఒక ప్రజానాయకుడిని కోల్పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ**



**ఎల్కతుర్తి జూన్11 (పీపుల్స్ డైరీ) :** ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఎల్కతుర్తి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయంలో పలు విద్యా సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఎంఈఓ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బంది సురేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ గౌడ్ మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన ఫీజుల నియంత్రణ చర్యలు అమలులోకి రాకపోవడం ఆందోళన కరమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు 20 నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచి విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయని విమర్శించారు. షూ టై బెల్ట్ పాఠ్యపుస్తకాలు తదితర వస్తువులను నిర్దిష్ట చోట్లే కొనుగోలు చేయాలని ఒత్తిడి తెచ్చి తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. అలాగే అనేక విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు భద్రతా ప్రమాణాలు అర్హత కలిగిన ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు పేర్కొన్నారు. గుర్తింపు అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేసి విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపశమనం కల్పించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర సాయిచందు జిల్లా కోశాధికారి పెండ్యాల బండి మండల నాయకులు శ్రీపతి రామ్ చరణ్ బుర్ర సుశాంత్ రావుల సిద్ధు తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ముస్లిం యువతి వివాహముకు అభ్యర్థన



**చేర్యాల రూరల్, జూన్ 11 :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో చేర్యాల వాస్తవ్యులు మహ్మద్ షాదుల్లా పరుపులు కుట్టుకునే వృత్తిని నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వారి కుమార్తె వివాహానికి సాయం అందించమని హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థను సంప్రదించారు. వీరి కుమార్తె వివాహానికి హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ నుండి ఒక క్వింటాల్ బియ్యం సాయం అందించారు. ఈ పేదింటి ముస్లిం మహిళ పెళ్ళికి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీల శివకుమార్ గుప్తా, అయిత సంపత్ కుమార్ గుప్తా, అయిత రామగుప్తా, అయిత లక్ష్మణ్ గుప్తా, షాదుల్లా వారి బంధువులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన-జిల్లా కలెక్టర్ కె.హైమావతి



**కోహెడ జూన్ 11 (పీపుల్స్ డైరీ):** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో తంగళ్లపల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్నఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణ ప్రాంతం మొత్తం కలియ తిరిగారు. రాష్ట్రం లోనే నిర్మాణ పురోగతిలో అగ్రస్థానంలో ఉందని 23 ఎకరాల్లో అతి పెద్ద విద్యా సంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధి లోయుద్దప్రతిపాదకన పూర్తిచెయ్యాలనిఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చుట్టూ కొండల నడుమ పచ్చని చెట్ల మధ్య నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్రంలో ఒక రోల్ మెడల్ గా నిలుస్తుందని తెలిపారు. రెవెన్యూ అధికారులు తరుచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

# మధ్యాహ్న భోజన సహాయకులకు శిక్షణ



**కోరుట్ల జూన్ 11:(పీపుల్స్ డైరీ) :** కోరుట్ల పట్టణంలోని పి. యం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథ మికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రధానో పాధ్యాయులకు మరియు మధ్యాహ్న భోజన సహాయ కులకు శిక్షణ కార్యక్రమం జ రిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగు ల నరేశం మాట్లాడుతూ ప్ర తి పాఠశాల పరిసరాలు, వంట పాత్రలు ,త్రాగునీరు, వంట సామాగ్రి శుభ్రంగా ఉం డాలని వేడిగా ఉన్న పౌష్టికా ర ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని,రోజు వారీ మెనూ తప్పకుండా పాటిం చాలని చెప్పారు. మాధ్యాహ్నభోజన సహాయకులు విధిగా గ్లౌజులు ధరించాల ని,చేతులను ఎప్పటికప్పు డు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, మార్గం రాజేంద్రప్రసాద్, న ర్సింహామూర్తి సి.ఆర్.పి లు పి.గంగాధర్,జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నా రు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**మెట్ పల్లి జూన్11: (పీపుల్స్ డైరీ) :** మెట్ పల్లి పట్టణంలో సాజి ద్ వాజిద్ లారీ ట్రాన్స్పోర్ట్ యజమాన్యం ల తండ్రి గత కొన్ని రోజులుగా అనారో గ్యంతో బాధపడుతూ ఇటీ వల మరణించగా వారి కు టుంబ సభ్యులను గురు వారం రోజు బీడీ కాలనీ లో ని వారి నివాసంలోఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యుల కు ప్రగడ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించకపోతే 5000 జరిమానా




**భీమదేవరపల్లి జూన్ 11 ( పీపుల్స్ డైరీ ) :** ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించకపోతే 5000 రూపాయల జరిమానా విధిస్తామని హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రసూల్ పల్లి గ్రామ సర్పంచ్ బోయినీ మహేష్ యాదవ్ తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతను పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.. పంచాయతీకి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు..

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు:**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు వివిధ కాలనీల సభ్యులు గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా, మల్లంపేట్ గ్రామంలోని వీరాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ని కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ అధ్యక్షులు ఎంబరీ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు మాదాస్ నవీన్, ప్రధాన కార్యదర్శి మాదాస్ నర్సింగరావు, జాయింట్ సెక్రెటరీ కుంట్ల నందు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు షామీర్పేట్ హనుమంతరావు, చింతకుంట్ల దేవేందర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

**బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్లకు నా మద్దతు ఉంటుంది - కొలుకుల జగన్**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 11**: బ్యాండ్ కళాకారుల న్యాయమైన డిమాండ్లకు తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీన సుందరయ్య కళానిలయంలో నిర్వహించనున్న బ్యాండ్ కళాకారుల రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్ ను గురువారం మాజీ కార్పొరేటర్ వారి నివాస కార్యాలయంలో బ్యాండ్ కళాకారులు, యజమానుల సమక్షంలో ఆవిష్కరించారు. వివాహ మరియు ఇతర శుభకార్యాలతో పాటు వివిధ బోనాల పండుగ తదితర శు భకార్యాలే కాకుండా అంతిమయాత్ర లాంటి ప్రతి కార్యక్రమాలలో బ్యాండ్ కళాకారులు నిత్యవసరంగా మారారని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పేర్కొన్నారు. నిత్యం ప్రజలలో మమేకమై వారి శుభకార్యాలకు ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడుతున్న బ్యాండ్ కళాకారుల పట్ల పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సరైనది కాదని తెలిపారు. ముఖ్యంగా వారి ప్రధాన డిమాండ్లైన పోలీస్ కేసులు, బ్యాండ్ సీజ్ చేయడం, శుద్ధ కాలుష్యం లాంటి పై కేసులు తదితర డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అంగీకరించి వారికి మద్దతుగా నిలవవలసిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, బ్యాండ్ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాచర్ల శేఖర్, ఉపాధ్యక్షులు మైమూద్, కాజ మియా, హరీష్, గోపాల్, నాగేందర్, గణేష్, కాశయ్య, గిరీష్, రహీం, బసవరాజ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 11**: కుత్బుల్లపూర్ నియోజకవర్గ టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం జరిగాయి. ఈ సంద ర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యుడిగా సబ్బని రమేష్ నియామకం



**హుజురాబాద్, జూన్ 11 (పీపుల్స్ డైలీ) :**కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు సబ్బని రమేష్‌ను భారత ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) సభ్యుడిగా నియమిస్తూ ప్రాంతీయ అధికారి డాక్టర్ రాహుల్ గౌలీకర్ ఉత్తర్వులు జారీ చేశారు. భారతీయ జనతా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న సబ్బని రమేష్‌కు కేంద్ర స్థాయిలో ఈ అవకాశం లభించడం పట్ల హుజురాబాద్ పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం హుజురాబాద్ పట్టణానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇటీవల జమ్మికుంటలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను సబ్బని రమేష్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సబ్బని రమేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన కేంద్ర నాయకత్వానికి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి సహా పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంస్థ ప్రతిష్టను మరింత పెంపొందించేందుకు కృషి చేస్తానని సబ్బని రమేష్ పేర్కొన్నారు.

## తుర్క చెరువును అభివృద్ధిపరిచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తాం

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 11**:గురువారం సిఎంసి నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధి బండారి లేఅవుట్, తుర్క చెరువు ప్రాంతాలలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు లో ప్రెజర్ తో నీటి సరఫరా, లైబ్రరీ పైకప్పు లీకేజీ, ఒంటరి మహిళలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, ఎస్ఎన్డిపి పనుల వంటి సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..గతంలో వర్షం వచ్చిన ప్రతిసారి బండారి లేఔట్ లోని ప్రజలు వరద నీటి సమస్యతో భయాందోళనకు గురయ్యేవారని గత 12 ఏళ్ల కాలంలో ఎస్ఎన్డిపి పనుల ద్వారా వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. బండారి లేఔట్ లోని లైబ్రరీ పైకప్పు లీకేజీ సమస్య పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి పైకప్పు లీకేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయింప చేయడంతో పాటు పెన్షన్లను, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి రేషన్ కార్డులను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. గతంలో ఎస్ ఎన్ డి పి పనుల ద్వారా బండారి లేఔట్ లో వరద ముంపు తీవ్రతను తగ్గించామని, రానున్న రోజుల్లో కూడా ఎస్ ఎన్ డి పి ఫేస్ -2 పనులను త్వరితగతిన పూర్తి చేసి వరద ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో కలసి తుర్క చెరువును సందర్శించిన ఎమ్మెల్యే చెరువులో మురుగునీరు కలవకుండా ప్రత్యామ్నా య మార్గాల ద్వారా మురుగునీటిని బయటకు పంపి ంచి వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆట సామాగ్రి తో పాటు చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లా దకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ డీఈ నాయక్, ఈఈ సురేష్ బాబు, వాటర్ వర్క్స్ మేనేజర్ సౌమ్య, ఏఈ రవీంద్ర నాయక్, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ జ్యోతి నరసింహారెడ్డి, చందు ముదిరాజ్, బాలాజీ నాయక్, గాజుల సుజాత, సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నరసింహారాజు, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి, పద్మావతి, లక్ష్మీ కుమారి, భారతి, శ్రీదేవి, మాన్య తదితరులు పాల్గొన్నారు.

## వరిలో వెదసాగు, సమతుల్య ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన



**దుబ్బాక ప్రతినిధి, జూన్ 11**: తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిద్ధిపేట ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ చెల్లాపూర్ గ్రామంలో వరిలో వెదసాగు, సమతుల్య ఎరువుల యాజమాన్యంపై గురువారం శాస్త్రవేత్తలు, రైతుల చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ అండ్ శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ పల్లవి మాట్లాడుతూ వ్యవసాయంలో కూలీల కొరత మరియు పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించేం దుకు రైతులు వరిలో వెదసాగు పద్ధతిని అనుసరించాలని సూచించారు. సాంప్రదాయ నారు నాటే విధానానికి భిన్నంగా మొలకెత్తించిన విత్తనాలను బురదగా తయారు చేసిన పొలంలో డ్రమ్ సీడర్ ద్వారా నేరుగా విత్తడం వల్ల నారు పెంపకం, పీకడం, నాట్లు వేయడం వంటి పనులు అవసరం ఉ ఒడవని తెలిపారు. ఈ పద్ధతితో కూలీల అవసరం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు తగ్గుతాయని, 15 నుంచి 20 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చని చెప్పారు. అలాగే పంట 7 నుంచి 10 రోజుల ముందు గానే కోతకు రావడం వల్ల తదుపరి పంటను త్వరగా సాగు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అధిక దిగుబడులు సాధించడం తో పాటు భూసారాన్ని కాపాడుకోవడానికి సమతుల్య ఎరువుల వినియోగం అవసరమని డాక్టర్ పల్లవి తెలిపారు. రైతులు యూరి యాను అధికంగా వాడుతూ, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మ పోషకాలను తక్కువగా వినియోగించడం వల్ల నేలలో పోషకాల అసమతుల్యత ఏర్పడి దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి రైతు ముందుగా నేల పరీక్ష చేయించుకుని సిఫార్సు చేసిన మోతాదులో ఎరువులను వాడాలని సూచించారు. భూసారాన్ని పెంచేందుకు జీలుగు, జనుము, పిల్లిపెసర, పెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని, అలాగే సేంద్రియ ఎరువులు, పశువుల ఎరువు, కంపోస్ట్ వంటి వనరులను రసాయన ఎరువులతో సమన్వయంగా వినియోగించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ, రైతులు వరి కోయ్యలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతు ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూషతో పాటు 35 మంది రైతులు పాల్గొన్నారు.

## సాయినాథ్ గార్డెన్స్‌లో ప్లాట్ యజమానుల ఆందోళన ఉద్రిక్తం

- 2004లో కొనుగోలు చేసిన ప్లాట్లను అక్రమంగా కంపెనీ పేరుకు మార్చారని ఆరోపణలు



**పటాన్‌చెరు, జూన్ 11**:సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని రుద్రారం సాయినాథ్ గార్డెన్స్‌లో ప్లాట్ యజమానుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది. 2004లో చట్టబద్ధంగా కొనుగోలు చేసిన తమ ప్లాట్లను అక్రమంగా ఇతరుల పేర్లకు మార్చి, ఎల్ఎస్ఎంఎల్ కంపెనీకి పట్టా పాస్ పుస్తకాలు జారీ చేశారని బాధితులు ఆరోపించారు. తమకు న్యాయం చేసి ప్లాట్లను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ప్లాట్ యజమానులు రోడ్డెక్కి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ జీపీఆర్ రియల్ మాఫియా కారణంగా తాము తీవ్ర అన్యాయానికి గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల సహకారంతో తమ ప్లాట్లను ఎల్ఎస్ఎంఎల్ కంపెనీ పేరుపై నమోదు చేసి దారి మళ్లించారని ఆరోపించారు. దశాబ్దా లుగా తమ ఆస్తుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్యకు పరిష్కారం లభించలేదని వాపో యారు. తమ ప్లాట్లను వెంటనే స్వాధీనం చేసి అసలు యజ మానులకు అప్పగించాలని, ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీపీఆర్ రియల్ మాఫియాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లాట్ యజమానులు జీపీఆర్ లే అవుట్‌లో ధర్నా నిర్వహిం చారు. అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## తెలంగాణలోనే ఆదర్శ మార్కెట్‌గా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్

- అతి త్వరలో మేకల మండి, చేపల మార్కెట్ నిర్మాణం
- త్వరితగతిన దుకాణాల సముదాయాల నిర్మాణ పనులు
- పరిశీలించిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జూన్ 11 :** పటాన్చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పది సంవత్సరాల క్రితం వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అప్పటి నుంచి మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రూ. 20 కోట్ల 46 లక్షల అంచనా వ్యయంతో 172 దుకాణాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి లైసెన్స్ కలిగిన వ్యాపారులకు అందజేస్తామని వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్, ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్ ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పేర్కొన్నారు. వ్యాపారులు, రైతులు, స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకా రం తో పటాన్చెరు మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవ ంతమైన, నంబర్ వన్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. భూమి కేటాయింపు అంశంపై త్వరలోనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి చర్చిస్తామని చెప్పారు. మార్కెట్ ఆదాయం పెంపొంది ంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డీఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలకు నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూన్ 11**:శుక్రవారం, సుభాష్ నగర్ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర హోసింగ్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన కొత్త సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్ మరియు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను సందర్శించి, కాలనీలో పాడైపోయిన కమ్యూనిటీ హాల్‌ను పునర్నించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం సభ్యులకు తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకయ్య, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, జాయింట్ సెక్రెటరీ బసవరాజ్, కోశాధికారి అహ్మద్, కమిటీ సభ్యులు నందు, రమేష్, లలిత, పరమేష్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా



**మొగుళ్లపల్లి, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** మండలంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టడంతో వాహనాదారుడి కాలు విరిగింది. ఘటనకు సంబంధించి మొగుళ్ళపల్లి 108 ఈఎంటి రాజు పైలట్ సత్యం అందించిన సమాచారం మేరకు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గడ్డం రవి మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలోని తమ బంధువు చనిపోతే దహన సంస్కార కార్యక్రమ ముకు వెళుతున్న క్రమంలో ఇప్పలపల్లి గ్రామంలో బైక్ అదుపుతప్పి కింద పడిపోగా అతనికి ఎడమ కాలు విరిగింది. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించడంతో. హుటాహుటిన 108 అంబులెన్స్ ఘటన స్థలానికి చేరుకొని వాహనదారున్ని ఈఎంటి రాజు పైలెట్ సత్యం ప్రథమ చికిత్స అందిస్తూ సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన సమాచారం రావడంతో తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని వాహనదారునికి చికిత్స అందించిన 108 ఈఎంటి రాజు, పైలెట్ సత్యం సేవలను స్థానికులు అభినందించారు.

## సైడ్ కాలువకు తాత్కాలిక మరమ్మతులు

### ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు



**మొగుళ్ళపల్లి, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రం నుండి చిట్యాల కు వెళ్లే ప్రధాన రహదారిలో మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ సమీపము నుండి బస్టాండ్ వరకు. సైడ్ కాలువకు గ్రామ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, గ్రామపంచాయతీ సిబ్బందితో. గురువారం తాత్కాలిక మరమ్మత్తులను చేయించారు. ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు మాట్లాడుతూ. వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా. వర్షపు నీరు నిలిచి ఉండడం కారణంగా దోమలు వృద్ధి చెంది. గ్రామస్తులకు డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని. ప్రజల యోగ క్షేమాలను దృష్టిలో ఉంచుకొని వర్షపు నీరు నిల్వ ఉండకుండా తాత్కాలికంగా గ్రామపంచాయతీ సిబ్బందితో సైడ్ కాలువలను తీయడం జరిగిందని ఉప సర్పంచ్ తెలియజేశారు.

## రాజ్యసభ ఎన్నికల్లో ఆర్వో నిర్ణయం చట్టవిరుద్ధం

### భద్రాద్రి డీసీసీ ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం



**పినపాక, జూన్ 11,(పీపుల్స్ డైరీ) :** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తెలంగాణలో కేసు ఉందనే ఆరోపణలతో తిరస్కరించడం చట్టవిరుద్ధమని భద్రాద్రి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భం గా ఆయన గురువారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, రిటర్నింగ్ అధికారి (ఆర్వో) తీసుకున్న నిర్ణయం పూర్తిగా చట్టవి రుద్ధమని, వెంటనే ఆ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, అలాంటప్పుడు ఆమె ఏ విషయాన్ని దాచారని నామినేషన్‌ను తిరస్కరించారో స్పష్టం చేయాలని ప్రశ్నించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజాస్వామ్యా న్ని, రాజ్యాంగ విలువలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో తగిన సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని బరిలోకి దింపడం, అదే క్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడం బీజేపీ కుట్రలో భాగమేనని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కేంద్రం మరియు రాష్ట్రంలో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని గోడిశాల రామనాథం హెచ్చరించారు. ఈ సమావేశం లో పినపాక సర్పంచ్ అలివేలు, కోడిరెక్కల సాయి, స్వతంత్ర రెడ్డి, పినపాక ఉప సర్పంచ్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు





## విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

**మట్టెవాడ, జూన్ 11 (పీపుల్స్ డైరీ);** నిర్వహించాల్సిన విధులను నిర్వహించకుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు తెలియచేశారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని గురువారం కిట్స్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో తొలిసా రిగా గతంలో ఎన్నడు లేని విధంగా సిసిటిఎనఎస్ అప్లికేషన్ 2.0 ద్వారా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ ఆన్ లైన్ పద్దతిలో సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, పెండింగ్ కేసుల, కేసుల పురోగతికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందచే శారు. అనంతరం అధికారులనుద్దేశించి పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా వెళ్ళి తనిఖీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యా సంస్థల 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసు కోవాలని, రానున్న విద్యా సంవత్సరాన్ని పురస్కరించు కోని విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల ను పాఠశాలలకు తరలించే స్కూల్ బస్‌ల స్థితిగతులపై స్థానిక పోలీస్ అధికారులు వ్యక్తిగతంగా వెళ్ళి బస్సులను తనిఖీ చేయాలని. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వరుస సంఘటనలను దృష్టిలో వుంచుకోని నగరంలో నేపాల్ దేశానికి చెందిన పౌరులు ఎక్కడ పని చేస్తున్నా రు, ఎక్కడ నివసిస్తున్నారు, ముఖ్యంగా ఇండ్ల ల్లో పనిచేసే వారి వివరాలను సేకరించాలని, రాబోవు లోక్ అదాలత్ ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరి ష్కారం అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని, పెండింగ్ కేసులను పరిష్కరించడంతో పాటు, పెండింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమా వేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజ మహేంద్ర నాయక్, దార కవిత, అదనపు డిసిపిలు రవి, బాలస్వామి, ప్రభాకర్ రావు, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్-ఇన్స్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం రాజ్యాధికారమే లక్ష్యం

### బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్

**మొగుళ్ళపల్లి, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో బీసీ , ఎస్సీ , ఎస్టి జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ సామజిక న్యాయం రాజ్యాధికారమే లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో. జూన్ 26న జరగనున్న భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ కన్వీనర్ రాదాడి దేవేందర్, కో- కన్వీనర్, కొత్తూరి రవీందర్, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఎవరికి ఎంత కులమో వారికి అంత వాటా, సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ . రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు సామాజిక న్యాయం, రాజకీయ భాగస్వామ్యం కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత వెనుకబడిన వర్గాల జీవితాల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ, పూర్తి స్థాయి సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారత ఇంకా అందలేదని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జనాబానిష్పత్తి మేరకు



అవకాశాలు, వాటా, రాజ్యాధికారం దక్కాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమా లలో భాగంగా జూన్ 26న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ దూడపాక రాజు, వార్డ్ మెంబర్ బండారి కుమార్, బీసీ ఎస్సీ , ఎస్టి జేఏసీ జిల్లా నాయకులు జోగుల సమ్మయ్య ,దూడపాక రవి, దూడపాక శ్రీకృష్ణ, మండల నాయకులు, దాస్యం శ్రీనివాస్,అశోక్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** ప్రైవేట్ విద్యా సంస్థల ఇష్టారాజ్యంతో ఇల్లందులో ప్రైవేటు విద్యాసంస్థల దోపిడికి అడ్డూ అదుపులేకుండా పోయిందంటూ ఆగ్రహం వ్యక్తంచేస్త ఇల్లందు నియోజకవర్గ మాజీఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ ఆదేశాల మేరకు భారతరాష్ట్రసమితి విద్యార్థి విభాగ ఇల్లందు నియోజకవర్గ ఇన్ఛార్జ్ కాసాని హరిప్రసాద్ యాదవ్, విద్యార్థి విభాగ నాయకులు నీలం. రాజశేఖర్ ,నెమలి. నిఖిల్,వాంకుడోత్.బిపిన్ నాయక్, ఇల్లందు ఎంఈఓ ఉమా శంకర్ కి వినతిపత్రాన్ని అందజేస్తూ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు విద్యార్థి దశలో విద్యార్థు లపై పుస్తకాల భారం, పేద,మధ్యతరగతి తల్లిదండ్రులు ఆర్థికం గా ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతరాష్ట్రసమితి ఇల్లందు నియోజకవర్గ ఇన్ఛార్జ్ కాసాని. హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. ఇల్లందులో విద్యహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేటు విద్యాసంస్థల దోపిడికి అడ్డుఅదుపు లేకుండాపోయిందని విద్యను వ్యాపారంగా మలిచి వ్యాపార ధోరణితో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరి స్తుండటంతో సామాన్య ,పేద, మధ్యతరగతివారికి ఉన్నతవిద్య అందని ద్రాక్షగా మారిందని,తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించాలనే తల్లిదండ్రులు ఆకాంక్షను ప్రైవేట్ స్కూళ్ళు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని, పాఠశాలలు ప్రారంభ మయ్యే సమయంలో విరివిగా దొరికే పాఠ్యపుస్తకాలను యూనిఫామ్‌లను సిండికేట్ గా ఏర్పాటు చేసుకొని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నిర్ణయించిన షాపులోనే కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా సిండికేట్ వ్యవస్థగా మారి కేటాయించిన నిర్ణీత షాపులలోనే కొనుగోలు చేయాలం టూ హుకుం జారీ చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇట్టి ఫిర్యాదుల పరిష్కారం కొరకు గ్రీన్ ఛానల్‌ని ఏర్పాటు చేయాలని కోరారు.



## వరంగల్‌లో మైనారిటీ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి : సయ్యద్ వలి

**ఆత్మకూరు, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మైనారిటీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వెంట నే ప్రభుత్వ మైనారిటీ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని తురక కాశ సంక్షేమ సంఘం (టికెఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సయ్యద్ వలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది పేద మైనారిటీ బాలబా లికలు ఇంటర్మీడియట్ పూర్తి చేసినప్పటి కీ, జిల్లాలో ప్రత్యేకంగా మైనారిటీ డిగ్రీ కళాశాల అందుబాటులో లేకపోవడంతో పైచదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్థోమత లేక, ప్రైవేట్ కళాశాలల్లో చేరలేక చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని పేర్కొన్నారు. మైనారిటీ విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభు త్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని, వారి చదువుపై చిన్నచూపు చూడటం సరికా దని సయ్యద్ వలి హితవు పలికారు. విద్యా హక్కు అందరికీ సమానమేనని, పేద మైనారిటీలకు ఉన్నత విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే విద్యా సంవత్స రంలోనే వరంగల్ జిల్లాలో మైనారిటీ డిగ్రీ కళాశాల ప్రారంభమయ్యేలా పాలకులు చర్యలు చేపట్టాలన్నారు.

## సింగరేణి పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి



**టెండర్లను తమ ప్రభుత్వాలు అనుకూల వ్యక్తులకు ఇచ్చేందుకే సైట్ విజిట్ దందాకు తెరలేపారు...!**

**సింగరేణి ఓవర్ డ్రాఫ్ట్ రూ. 4 వేల కోట్లకు చేరుకోవడం సిగ్గుచేటు**

**కేటీకే-8 ఇంక్లైన్ గేటు మీటింగ్ లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి**

**గణపురం, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ హటా వో... సింగరేణి బచావో అనే నినాదంతో నేడు భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాల యంలో నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ సదస్సుకు ఏరియాలోని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యం లో గణపురం మండలంలోని కేటీకే - 8 ఇంక్లైన్ గని ఆవరణలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంత రం గని ఆవరణలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలతో ప్రశ్నా ర్థకంగా మారిన సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మికులందరిపై ఉందన్నారు. దీనికి కార్మికులంతా చైతన్య వంతులు కావాలని సూచించారు. సింగరేణిలో జరుగు తున్న అవినీతి అక్రమాలు, టెండర్లలో జరుగుతున్న అవినీ తి కాంగ్రెస్ ప్రభుత్వ వ్యక్తులకు టెండర్లు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్న కుట్రలతో కంపెనీకి తీవ్ర నష్టం కలిగిస్తుంద న్నారు. కంపెనీకి నష్టం కలిగించే టెండర్లను దక్కించు కోవడానికి కుట్రలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో సైట్ విజిట్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు అందులో భాగంగానే నైని బొగ్గు బ్లాక్‌లో జరిగినటువంటి కుంభకో ణాన్ని హరీష్ రావు బయటకు తీయడమే దానికి ప్రత్యక్ష సాక్షం అన్నారు. దీంతో నైన్ ని బ్లాక్‌లో టెండర్లు మొత్తం రద్దు చేశారన్నా రు. సంస్థ ఆర్థిక పరిస్థితి దివాలా తీయడా నికి కారణం కాంగ్రెస్ నాయకుల అనుకూల వ్యక్తులకు, సీఎం రేవంత్ రెడ్డి బంధువు సృజన్ రెడ్డికి తక్కువ ధరకు కాంట్రాక్టులను ఇవ్వడమే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఓవర్ డ్రాఫ్ట్ రూ.3,200 కోట్లు అయితే, సింగరేణి ఓవర్ డ్రాఫ్ట్ రూ. 4 వేలకు చేరడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రం కంటే ఎక్కువ అప్పు సింగరేణికే ఉందన్నారు. మా కార్మికు ల రూ.300 కోట్ల బాండ్లు అమ్మినా కూడా సింగరేణి ఇంకా అప్పుల పాలవ్వడం సిగ్గుచేటు అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2 వేల కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.4 వేలకోట్లు లాభాలవాట పంచకుండా పక్కకు పెట్టిన ఈ మొత్తం రూ.6వేల కోట్ల డబ్బులు ఏమయ్యాయో యాజమాన్యాన్ని తెలపాలని డిమాండ్ చేశారు. వెంటనే సింగరేణిలో కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని కార్మిక సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రేపు డిపెండెంట్ ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం బట్టి విక్రమా ర్క నిమక పత్రాలు అందజేస్తున్నాడని ప్రకటించారు. కానీ 9 నెలలుగా వాళ్లకు నియామక పత్రాలు ఇవ్వకుండా ఇంట్లోనే ఉంచారని, వాళ్లు తొమ్మిది నెలల వేతనం నష్టపోయారని ఆ తొమ్మిది నెలల వేతనాన్ని కూడా అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో వెంటనే మెడికల్ బోర్డు పెట్టి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ. 30 లక్షల వడ్డీ లేని రుణాలు ఇచ్చి, మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్ రెడ్డి, దేవరకొండ మధు, సదానందం, రాజేందర్, సురేష్ చారి, 28వ వార్డ్ కౌన్సిలర్ భోగం నరేందర్, బాలాజీ, కిషన్, రమణారెడ్డి, రమేష్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో భూ సమస్య పరిష్కారం

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దళితులు



**చిట్యాల, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి సి గ్రామంలో ఎస్సీ మాదిగలకు 1998 వ సంవత్సరంలో( ఎల్పిఎస్) భూమి కొనుగోలు పథకం కింద ఇండ్ల స్థలాలకు కొనుగోలు చేసి గ్రామానికి చెందిన నిరుపేద మాదిగలకు చిట్యాల శివారు సర్వేనెంబర్ 162 మరియు 166 లో 5 ఎకరాలను 110 మందికి ఆనాడే లేఅవుట్ చేసి పట్టా సర్టిఫికెట్లు మహిళల పేరు మీద ఇవ్వడం జరిగింది. అట్టి ప్లాట్ లలో మాదిగలు ఇండ్లు నిర్మాణం చేయకుండా పట్టాదారు కోడేల రాజయ్య చిన్న చిన్న గొడవలతో దళితులను ఇల్లు కట్టుకోకుండా ఆపారు. ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరైన కట్టుకునే పరిస్థితి లేకుండా చేసినారు. అప్పటినుండి వారితో అల్లర్లు గొడవలు జరుగుతూన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పరిపాలనలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి ఇట్టి విషయాన్ని పలుమార్లు తీసుకుపోగా ఈ విషయంపై రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ఇటీవల ఆర్డిఓ తహసిల్దార్‌తో ఎమ్మెల్యే మాట్లాడటం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో గురువారం చిట్యాల తహసిల్దార్ మండల సర్వేయర్ చేత దళితులకు ఐదు ఎకరాలను చూపించి హద్దులు నిర్ణ యించి రాళ్లు పాతించారు. సంబంధించిన అధికారులు పోలీసు అధికారులు మాకు రక్షణ కల్పిస్తూ ఇల్లు నిర్మాణం చేసుకునే విధంగా సహకరించాలని దళితులు కోరుతున్నారు. అలాగే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక దృష్టితో మా దళితులకు 110 మందికి ఇల్లు మంజూరు చేసి కట్టించాలని దళిత సోదరులు కృతజ్ఞతలు తెలుపుతూ కోరారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘమైన పెద్ద సమస్యను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిష్కరించి ఐదెకరాల భూమికి హద్దులు ఏర్పాటు చేయించడంలో కృషి చేసిన సహకరించిన ఎమ్మెల్యేకు దళితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య నాయకులు పుల్ల సమ్మయ్య ధబ్బేట రవి మాసు మల్లయ్య పుల్ల శైలేందర్ పుల్ల రాయ నరసయ్య గిన్నారపు రమేష్ కనకం సారయ్య లద్దునూరి సాంబయ్య దూడపాక సాంబయ్య కనకం రమేష్ తదితరులు ఉన్నారు.



## నూతన కమిటీ అధ్యక్షులుగా హరికృష్ణ ఎన్నిక

**చిట్యాల, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** మండల ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పువ్వాటి హరికృష్ణ గౌరవ అధ్యక్షులుగా గుమ్మడి సత్యం ప్రధాన కార్యదర్శిగా సర్వు రాజు ఉపాధ్యక్షులుగా మారెల్ల దేవేందర్ రెడ్డి బుర్ర రవీందర్ జయ్యారపు రవీందర్ కోశాధికారిగా జన్నె వేణు సలహా కార్యదర్శులుగా ఐలయ్య సట్ల కొండల్ లావుడ్య రాకేష్ జోగు భాను మేకల శ్రీనివాస్ ఎన్నిక య్యారు. నూతన అధ్యక్షునికి కమిటీకి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన మాధవరెడ్డి



**చిట్యాల,జూన్11(పీపుల్స్ డైరీ) :** యువ క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్యేశంతో చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామ వాస్తవ్యులు కోల్ ఇండియా సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు బిల్లా మాధవరెడ్డి గ్రామంలోని క్రీడాకారులకు గురువారం క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు క్రీడాకారులు మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి ఇటువంటి సహకారం ఎంతో ఉపయో గపడుతుందని వారు పేర్కొన్నారు.అనంతరం బిల్లా మాధవరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల ఆసక్తి కలిగిన యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారుల అభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సారయ్య నాయకులు సాదరాజు సర్వ శరత్ వల్లబోజు నరేష్ గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఆ ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి : స్వాతి గౌడ్



**చిట్యాల, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలలోని ప్రైవేట్ స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా ఐఐటి జేఈఈ నీట్ సివిల్స్ మెడికల్ ఫౌండేషన్ పదాలు వాడే ప్రైవేట్ స్కూల్స్ కు సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించకపోతే వాటిపైన అధికారులు చర్యలు తీసుకోకపోతే స్కూళ్ల ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఐసా విద్యార్థి సంఘం జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆమె నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ప్రైవేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనుమతులు ఉంటేనే వాటికి సంబంధించిన గుర్తింపు నెంబర్లను ఫ్లెక్సీ లలో పాంప్లెట్లలో పెట్టాలని పేద విద్యార్థులను ఆసరా చేసుకొని ఆకర్షించే ఫీజులు వసూలు చేస్తామంటే సహించేది లేదన్నారు. జూన్ 14వ తారీకు లోపు ఈ పేర్లను తొలగించాలని ఐసా విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు తల్లి దండ్రులను కలుపుకొని విద్యార్థి సంఘాలను కలుపుకొని కమిటీ వేసి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అక్షర జెస్సీ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల అందజేత




**గణపురం, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామాన్ని హెల్ప్ టు నీడ్, లక్ష్మి అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా దత్తత తీసుకుని నిరుపేద కుటుంబాలకు చెందిన సెగ్గం విజయలక్ష్మి, పూరెళ్ల అమృతమ్మ లకు బుధవారం నిత్యావసర సరుకులు అందజేశారు. నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు రోజువారీ అవసరాలకు కావాల్సిన సరుకులు ఇవ్వడం ద్వారా వారికి కొంత ఊరట కలిగించామని సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ డాక్టర్ ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... నిస్వార్థంగా సేవ చేస్తున్న రెండు సంస్థల ప్రతినిధులను అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కోలేపాక కావ్య ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దౌడు రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లిబాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి లేక చేనేత కార్మికుల ఇబ్బందులు

### చేనేత ఉత్పత్తులపై టెండర్ విధానాన్ని రద్దు చేయాలి - మంత్రి తుమ్మలకు మాజీ మేయర్ సుధారాణి వినతి

**మట్టెవాడ, జూన్ 11 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మాజీ ఎంపీ, గ్రేటర్ వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరుతూ గురువారం వినతిపత్రం అందచేశారు. ఆ వినతి పత్రంలోని వివరాలు ఇలా ఉన్నాయి..చేనేత పరిశ్రమపై తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాదిమంది చేనేత కార్మికులు ముఖ్యంగా ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలలోని వేలాదిమంది కార్మికులు వారి కుటుంబాల వారు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం చేనేత ఉత్పత్తులపై టెండర్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, ప్రభుత్వం టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల నుండి చేనేత ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయకపోవడం వలన చేనేత ఉత్పత్తుల నిల్వలు పేరుకుపోయి "చేనేత కార్మికులకు ఉపాధి" లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా బెడ్ షీట్లు, జంపఖానాలకు చాలా ప్రసిద్ధి చెందినది. సుమారు 10 వేల మంది చేనేత కార్మికులు మగ్గాల మీద బెడ్ షీట్లు, జంపఖానాలను నేస్తూ ఉపాధి



పొందుతూ జీవనం సాగిస్తున్నారు. ఇంతకుముందు గత రెండు నెలల క్రితం వరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 1 ప్రకారం టెస్కో ద్వారా చేనేత సహకార సంఘాల నుండి నేరుగా బెడ్ షీట్లు, జంపఖానాలను కొనుగోలు చేసి ప్రభుత్వ హాస్టళ్లకు పంపిణీ చేసేవారు. ప్రస్తుతం జీవో నెంబర్ 1ని రద్దు చేసి, టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టడం వలన చేనేత ఉత్పత్తులను పంపిణీ చేసే అవకాశం చేనేత సహకార సంఘాలకు లేకుండా పోతున్నది. దీనివలన చేనేత సహకార సంఘాలలో చేనేత కార్మికులు నేసిన చేనేత ఉత్పత్తులైన బెడ్ షీట్లు జంపఖానాల నిలువలు బాగా పేరుకుపోయాయి. గత రెండు నెలలుగా ఈ నిల్వలు బాగా పేరుకుపోవడం వలన జూన్ 01వ తేదీ నుండి వరంగల్ లో మగ్గాలను బంద్ చేయడం" జరిగింది. తద్వారా దీనిపై ఆధారపడిన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సుమారు "10 వేల మంది చేనేత కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను" ఎదుర్కొంటున్నారు. కావున చేనేత రంగంపై ఆధారపడిన రాష్ట్రంలోని చేనేత కార్మికులు ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చేనేత కార్మికుల ఉపాధి, సంక్షేమం కొరకు చేనేత ఉత్పత్తులపై ప్రస్తుతం ప్రవేశపెట్టిన "టెండర్ విధానాన్ని రద్దు చేసి," ఇంతకుముందు ఉన్న "జీవో నెంబర్ 1ని యధావిధిగా పునరుద్ధరించి," టెస్కో ద్వారా ప్రభుత్వం నేరుగా చేనేత సహకార సంఘాల నుండి చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రభుత్వ హాస్టళ్లకు పంపిణీ చేసి మళ్లీ చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వరంగల్ మాజీ మేయర్ గుండు సుధారాణి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

## పంటల మార్పిడి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి దనసరి సీతక్క.

**గోవిందరావుపేట, జూన్ 11(పీపుల్స్ డైరీ) :** గురువారం మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి రాష్ట్ర పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావులతో కలిసి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల మార్పిడి విధానం, నూతన వంగడాల వినియోగం, ఎరువుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు విధానాలు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతి క సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సాగులో అధిక రసాయనాలు ఉపయోగిస్తే అనేక అనర్థాలకు దారి తీస్తుంది సేంద్రియ వ్యవసాయాలతో ఆరోగ్య కర జీవనం సాధ్యపడుతుందన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని



సూచించారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. వ్యవసాయ ఉత్తమ రైతులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సన్మానించి అభినందించారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి సందర్శించారు. వ్యవసాయం, ఉద్యాన వనం, పశుసంవర్ధక, మత్స్య, అనుబంధ రంగాలకు సంబం ధించిన ప్రదర్శనలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్, ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారు లు, ములుగు, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైమెన్లు రవీం దర్ రెడ్డి,కర్ల అరుణ, చల్వాయి,గోవిందరావు పేట గ్రామాల సర్పంచ్ లు,సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అసైన్డ్ భూములకు అమ్ముకునే హక్కులు కల్పించాలి

### ఎలుకటి రాజయ్య మాదిగ

**చిట్యాల, జూన్ 11(పీపుల్స్ డైరీ) :** పేదలకు సంబంధించిన అసైన్డ్ సీలింగ్ భూములకు పట్టా భూములతో సమానం గా అమ్ముకునే కొనుక్కునే హక్కులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దళితుల కు పేదలకు సంబంధించిన సీలింగ్ అసైన్మెంట్ భూములకు పట్టా భూముల వలె అమ్ముకోవడానికి కొనుక్కోవడానికి సంబంధిత రైతులకు హక్కులు కల్పిస్తామ న్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని వారసత్వం మ్యూటేషన్ రిజిస్ట్రేషన్ సౌక ర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సీలింగ్ భూములు కలిగి ఉన్న రైతులు అమ్మ కూడదు కొనకూడదు అనే క్రయ విక్రయాల నిషేధమును ఎత్తివేయాలన్నారు.

## ఏన్కూరులో భారీ వర్షం

### ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు

**ఏన్కూరు, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలంలో బుధవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు ఉరుములు ,మెరుపులు, పిడుగుల శబ్దాలు ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. విద్యుత్ స్తంభాలు, చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది .భారీ వర్షం మూ లంగా నాచారం సమీపంలోని పెద్దవాగు, రాళ్లవాగు ఉధృతంగా ప్రవహించాయి .రాళ్ళవాగు ఉధృతం గా ప్రవహించడం వల్ల నాచారం శ్రీశ్రీశ్రీ అద్భుత వెంకటే శ్వర స్వామి దేవాలయానికి వెళ్లే వైపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది .పలుచోట్ల చెరువులలోకి గణనీ యంగా నీరు చేరింది. వర్షం మూలంగా నాచారం దగ్గర వంతెన నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడింది. పలుచోట్ల అంతర్గత రోడ్లు జలమయమ య్యాయి. ఏన్కూరు ప్రధాన రహదారిలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట రోడ్డు వెంట నీళ్లు నిలిచిపోయాయి.







## రైతులకు అందుబాటులో యూరియా బుకింగ్ యాప్

### ఏఓ సురేందర్ రెడ్డి



**మొగుళ్లపల్లి, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రైతు సోదరులు తమ పంట చేనులో వేసేందుకు అవసరమైన యూరి యాకు సంబందించి మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. గురువారం నుండి "యూరియా ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ " జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల లో అమలు చేయడం జరిగిందని. ఇక నుండి రైతులు సంబంధిత మండలాలలో మాత్రమే యూరియా బుకింగ్ చేసుకొనుటకు అవకా శం కల్పించడం జరిగిందని, కావున ఇట్టి విషయాన్ని మొగుళ్ళపల్లి మండల రైతు సోదరులు తమ అవసరాల మేరకు యూరియాను బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాల్సిందని రైతులకు మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

# అభివృద్ధిపై ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేస్తారా?

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు సిగ్గం సిద్దు

**భూపాలపల్లి, జూన్ 11 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చేపట్టా ల్సిన పనులపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం కాంగ్రెస్ నాయకుల అసహనానికి నిదర్శనమని బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు సెగ్గం సిద్దు మండిపడ్డారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అర్బన్ మాజీ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భూపాలపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అని, ఆయన హయాంలో తీసుకొచ్చిన నిధులతో చేపట్టా ల్సిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వ కంగానే నిలిపివేసిందని ఆరోపించారు. భూపాలపల్లి అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనుల వివరాలను ప్రజల ముందుంచితే అధికార పార్టీ నాయకులు ఉలిక్కిపడుతున్నారని, అభివృద్ధి చేయలేక విమర్శలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన పలు ప్రాజెక్టులు నేటికీ ప్రారంభం కాకపోవడం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సీఎస్ఆర్ నిధులతో అంబేద్కర్ జంక్షన్ నుంచి కేటీకే ఫైన్‌లైన్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు సమకూర్చి పనులు ప్రారంభించినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని నిలిపివేసిందని ఆరోపించా రు. అంబేద్కర్ జంక్షన్ నుంచి కృష్ణకాలనీ వరకు 100 అడుగుల వెడల్పుతో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఎర్రచెరువు ప్రాంతంలో




వారాంతపు సంత, కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, ఆటోస్టాండ్‌ను ఒకేచోట ఏర్పాటు చేసి పట్టణ ట్రాఫిక్ సమస్యలను తగ్గించాలనే ఉద్దేశంతో గతంలో ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ, కాంగ్రెస్ నాయకుల రాజకీయ ప్రయోజనాల కారణంగా ఆ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. ఈ సమావేశంలో టీబీజీకే ఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, కౌన్సిలర్లు మోతే రాజు పటేల్, భోగం నరేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కం రవికుమార్, ముంజంపల్లి మురళీధర్, పిల్లలమర్రి నారాయణ, సదానందం, కట్టా నరసింహ చారి, జ్యోతుల వెంకన్న, తిరుపతి, మనోహర్, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com